నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

**నీలగిరి నిత్యపద్యం**

అపజయములు కలుగ యవనిలోనెపుడును
తప్పటడుగులనుచు తలచవలదు
అనుభవములె మనకు నగును గుణపాఠంబు
భవితలోన నవియె బనికివచ్చు

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 107 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 16-7-2025 | పేజిలు -8 | వెల: రూ. 5.00



## దివి నుంచి భూవికి శుభాంశు శుక్లా

- ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర
- ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు

కాలిఫోర్నియా,
భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరిగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్

-మిగతా 2 లో



# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

### 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి

- కోవిడ్ వ్యాక్సిన్ లతో అంతర్జాతీయ గుర్తింపు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,జూలై 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త

-మిగతా 2 లో



## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

- ఫార్మసీ,లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక
- మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి
- నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, జూలై 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం

-మిగతా 2 లో



## కేరళ నర్సు నిమిష ప్రియ మరణశిక్ష వాయిదా..!

- యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం
- ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

న్యూఢిల్లీ
యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష

-మిగతా 2 లో





## భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

- ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

ముంబై, జూలై 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి

-మిగతా 3 లో




## తెలంగాణలో సంచలనం.. భార్య చేతిలో మరో భర్త బలి

### అద్దె కారుతో గుద్దించి భర్తను హత్య

- యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ ఘటన
- భర్త హత్య కేసులో విస్తుపోయే విషయాలు
- ప్రియుడి కోసమే భర్తను చంపిన భార్య
- అద్దెకారుతో స్వామి బైక్ ను ఢీ కొట్టిన నిందితులు
- రోడ్డు ప్రమాదంగా నమ్మించే ప్రయత్నం
- భర్త మృతదేహం వద్ద దొంగ ఏడుపులు
- పోలీసు విచారణలో దొరికిపోయిన దొంగలు

యాదాద్రి భువనగిరి, జులై 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)
దేశ వ్యాప్తంగా భర్తలను హతమారుస్తున్న భార్యల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతుంది. ఈ మధ్య కాలంలో ఈ ఘటనలు మరింత ఎక్కువయ్యాయి. తాజాగా తెలంగాణలో అలాంటి ఘటనే మరొకటి చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం జరిగింది. ఓ భార్య తన భర్తను కారుతో ఢీ కొట్టించి హత్య చేయించింది.

-మిగతా 2 లో





## చిన్నప్పుడు కిరాయి తీసుకుని సైకిల్ తొక్కేవాన్ని

- పేద కుటుంబం నుండి ఈ స్థాయికి చేరుకున్నా
- ఇకపై ప్రతి ఏటా సైకిళ్లను పంపిణీ చేస్తా
- త్వరలోనే ఎల్ కేజీ పిల్లలకు 'మోదీ కిట్స్' అందజేస్తా
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటన
- సిరిసిల్లలో సైకిళ్ల పండుగ షురూ....
- మోదీ గిఫ్ట్ పేరుతో టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేసిన బండి సంజయ్
- హాజరైన కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు
- సైకిళ్లు తీసుకున్న విద్యార్థుల్లో పెల్లుబికిన సంతోషం
- విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించిన బండి సంజయ్

సిరిసిల్ల, జూలై 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
తాను పేద కుటుంబం నుండి వచ్చానని, సొంతంగా సైకిల్ కూడా ఉండేది కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులంతా పేద కుటుంబాలకు చెందిన వారేనని, ఆ బాధ విద్యార్థులు పడకూడదనే ఉద్దేశంతోనే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తానని ప్రకటించారు. దీంతోపాటు త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ 'మోదీ కిట్స్' పేరుతో బ్యాగు, వాటర్ బాటిల్, పెన్నులు, పెన్సిళ్లు, నోట్ బుక్స్ అందజేస్తానని తెలిపారు. ఈరోజు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిరిసిల్లతోపాటు తంగళ్లపల్లిలో టెన్త్ చదువుకునే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ బండి సంజయ్ కుమార్ తన చేతుల మీదుగా సైకిళ్లను అందజేశారు. ఆ సైకిళ్లను అందుకున్న విద్యార్థులు ఆనందానికి అవధుల్లేకుండా

-మిగతా 8 లో

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

(మొదటి తరువాయి)

యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

## దివి నుంచి భూవికి శుభాంశు శుక్లా

(మొదటి తరువాయి)

తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ, టిబర్ కపు‌లు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

(మొదటి తరువాయి)

చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ-,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫా డెవలప్మెంట్ చేస్తున్నందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ- కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,మహాత్మగాంధీ యూనివర్సిటీ- వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కెనడాలో జగన్నాథ రథయాత్రపై కోడిగుడ్లు

**టొరంటో జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కెనడాలోని టొరంటోలో శ్రీ జగన్నాథుని రథయాత్రపై దాడి జరిగింది. భక్తి పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ వీధిలో వెళ్తున్న భక్తులపైకి ఓ భవనంపై నుంచి కోడి గుడ్లు విసిరారు. దీనిపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, ఇది అత్యంత హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్పందిస్తూ, ఇటువంటి హేయమైన చర్యలు పండుగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.ఈ పండుగ ఐకమత్యం, అందరినీ కలుపుకొనిపోవడం, సామాజిక సామరస్యాలను పెంపొందిస్తుందని తెలిపారు. ఈ దాడికి పాల్పడినవారిని చట్టానికి జవాబుదారీ చేయాలని కెనడా అధికారులను కోరినట్లు చెప్పారు. కెనడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేరళ నర్సు నిమిష ప్రియ మరణశిక్ష వాయిదా..!

(మొదటి తరువాయి)



అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు- సమాచారం. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు. నిమిష కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు. పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడింది.

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

(మొదటి తరువాయి)

దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్‌ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# తెలంగాణలో సంచలనం.. భార్య చేతిలో మరో భర్త బలి..

(మొదటి తరువాయి)


మొదట అందరూ.. దీనిని సాధారణ యాక్సిడెంట్‌గానే భావించారు. కానీ పోలీసుల విచారణలో అసలు నిజం బయటకు రావడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే..యాదాద్రి భువనగిరి జిల్లా కాటేపల్లి వద్ద సోమవారం (జూలై 13) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై వెళ్తున్న స్వామిని వెనుక నుంచి వచ్చిన ఒక కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్వామి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు గుర్తించి అతడిని హాస్పిటల్‌లో చేర్పించారు. అతడు చికిత్స పొందుతూ.. ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యాక్సిడెంట్ జరిగిన తీరును పరిశీలించారు. మొదట రోడ్డు ప్రమాదంగా భావించిన పోలీసులు.. ఘటనను లోతుగా విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి. భార్యే పక్కా ప్లాన్ ప్రకారం భర్తను హత్య చేయించినట్లు నిర్ధారణ అయింది. ఒక కారుని రెంట్‌కు తీసుకుని భర్త స్వామిని చంపించినట్లు పోలీసులు గుర్తించారు.

– డీసీపీ చెప్పిన వివరాల ప్రకారం..

కాటేపల్లి గ్రామ శివారులో జరిగిన స్వామి హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. మంగళవారం డీసీపీ ఆకాంక్ష్.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. స్వామి హత్యకు అక్రమ సంబంధమే కారణమని తేల్చారు. చెల్లి వరుసైన మహిళతో ఇల్లీగల్ రిలేషన్‌షిప్ పెట్టుకోవడంతో.. అతన్ని చంపేశారని డీసీపీ తెలిపారు. జులై 13వ తేదీన కాటేపల్లి గ్రామ శివారులో స్వామి(38) బైక్‌పై వెళ్తుండగా కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో స్వామి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేయగా.. సంచలన విషయాలు వెలుగు చూశాయి. స్వామిని అతని భార్య, బావమరిది చంపేసినట్లు గుర్తించారు. వీరిద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా.. అసలు వ్యవహారం బయటపడింది. బామ్మర్ది మహేష్ భార్యతో స్వామి అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం తెలిసిన స్వాతి.. భర్త స్వామిని నిలదీసింది. దీంతో ఆమెను వేధించసాగాడు. మరోవైపు.. బామ్మర్ది మహేష్‌కు కూడా ఈ అక్రమ సంబంధం వ్యవహారం తెలియడంతో.. స్వామిపై పీకల్లోతు పగ పెంచుకున్నాడు. ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఉందండోయ్.. స్వామి భార్య స్వాతికి కూడా వెరొకరితో ఇల్లీగల్ రిలేషన్ ఉంది. సాయి కుమార్ అనే వ్యక్తితో స్వాతి రహస్య ప్రేమాయణం సాగిస్తోంది. ఈ క్రమంలో స్వామిని అడ్డు తొలగిస్తే అన్నీ సెట్ అవుతాయని ఇటు స్వాతి, ఆమె ప్రియుడు.. అటు బామ్మర్ది మహేష్ భావించారు. ఇంకేముంది.. ముగ్గురూ కలిసి పక్కా ప్లాన్ వేశారు. మరో వ్యక్తిని తమ గ్యాంగ్‌లో చేర్చుకుని.. అతని సహకారంతో స్వామిని టార్గెట్ చేశారు. ఇంకేముంది.. అనుకున్నట్లుగానే జులై 13వ తేదీన రాత్రి స్వామికి స్పాట్ ఫిక్స్ చేశారు. ఆ రోజున స్వామి తన స్నేహితుడు వీరబాబు బైక్‌పై పల్లెర్లకు వెళు తున్నారు. ఈ విషయాన్ని స్వాతి.. మహేష్, సాయి కుమార్‌లకు తెలిపింది. అప్పటికే అద్దె కారును తీసుకున్న వీరు.. స్వామి బైక్‌ను ఫాలో అయ్యారు రాయగిరి-మోత్కూర్ రోడ్డులో కారుతో వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో స్వామి అక్కడికక్కడే మృతి చెందగా.. వీరబాబుకు తీవ్ర గాయాలు అయ్యాయి. అతనికి గాంధీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ కేసులో నిందితులైన గుంటి సాయి కుమార్, మృతుడి భార్య స్వాతి, మహేష్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు డీసీపీ ఆకాంక్ష్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి 4 మొబైల్ ఫోన్లు, ఒక హెూండా షైన్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# పిల్లల ఆధార్‌ను అప్‌డేట్ చేయండి..

## తల్లిదండ్రులకు ఉడాయ్ విజ్ఞప్తి..!




**న్యూఢిల్లీ జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఏడు సంవత్సరాలు నిండిన పిల్లల ఆధార్‌లో బయోమెట్రిక్ సమాచారాన్ని అప్‌డేట్ చేయడం కీలకమని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (UIDAI) పేర్కొంది. పిల్లల తల్లిదండ్రులు ఆధార్‌ను అప్‌డేట్ చేయాలని ఎలక్ట్రానిక్స్ అండ్ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ మంగళవారం సూచించింది. ఈ మేరకు మంత్రిత్వశాఖ ఓ ప్రకటన జారీ చేసింది. తల్లిదండ్రులు, సంరక్షకులు ఎవరైనా ఆధార్ కేంద్రానికి వెళ్లి పిల్లల ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయవచ్చని పేర్కొంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు ఉంటే ఫొటో, పేరు, పుట్టిన తేదీ, జెండర్, చిరునామా వంటి వివరాలను మాత్రమే ఆధార్‌లో నమోదు చేస్తారని పేర్కొంది. పిల్లల వేలిముద్రలు, ఐరిస్ తీసుకోరని చెప్పింది.పిల్లల వయసు ఐదేళ్లు దాటిన వెంటనే వేలిముద్రలు, ఐరిస్‌తో పాటు ఫొటోను సైతం ఆధార్‌లో అప్‌డేట్ చేయించాలని చెప్పింది. ఈ అప్‌డేట్ ఐదు నుంచి ఏడేళ్ల లోపు పిల్లలకు పూర్తిగా ఉచితమని.. ఏడు సంవత్సరాల తర్వాత అప్‌డేట్ ప్రక్రియ పూర్తి చేసేందుకు రూ.100 వసూలు చేయనున్నట్లు చెప్పింది. తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ సకాలంలో చేయకపోతే పిల్లల ఆధార్ నంబర్‌ను డీయాక్టివేట్ చేసే ప్రమాదం ఉందని పేర్కొంది. క్రమం తప్పకుండా, బయోమెట్రిక్ డేటా పిల్లలకు అనేక అనేక సౌకర్యాలుంటాయని చెప్పింది. పాఠశాల అడ్మిషన్, పరీక్ష రిజిస్ట్రేషన్, స్కాలర్‌షిప్, ప్రభుత్వ ప్రత్యక్ష నగదు బదిలీ తదితర పథకాలకు ఆధార్ అవసరమవుతుందని పేర్కొంది. తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లల ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయించాలని ఉడాయ్ కోరింది.

## 2025 జూలై 16, బుధవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
ఆషాఢమాసం (అమాంత) - శుక్లపక్షం
తిథి
చతుర్దశి: జూలై 15 సాయంత్రం 5:58 నుండి
పౌర్ణమి: జూలై 16 సాయంత్రం 5:12 వరకు
నక్షత్రం
పూర్వఫల్గుని: ఉదయం 6:29 వరకు
ఉత్తరఫల్గుని: ఆపై జూలై 17 ఉదయం 5:38 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
ఉదయం 5:55 - సాయంత్రం 6:49
చంద్రోదయం - చంద్రాస్తమయం
రాత్రి 9:07 - మధ్యాహ్నం 11:19 (జూలై 17)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:18 - 5:05
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:01 - 12:52
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 12:24 - 2:01
యమగండం: ఉదయం 7:33 - 9:10
దుర్ముహూర్తం: ఉదయం 11:06- 11:59
వర్జ్యం: సాయంత్రం 4:30 - 6:13

# జర్నలిస్టు లేకుంటే పార్టీలు లేవు..నాయకుడు లేడు...

- దాడుల సంస్కృతి మంచిది కాదు.. మీరే చట్టాలను గౌరవించకుంటే ఎలా..
- ప్రభుత్వం కఠినంగా స్పందించాలి..
- కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినబాక ప్రభాకర్



**షాద్ నగర్, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జర్నలిస్టులు లేకుంటే పార్టీలు వెలుగులోకి రావు.. జర్నలిస్టులు లేకుంటే నాయకులు పుట్టరు.. అలాంటి జర్నలిస్టులపై దాడులు ఎంతవరకు సమంజసమని షాద్ నగర్ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పినపాక ప్రభాకర్ ప్రశ్నించారు. జర్నలిస్టు వాహనాన్ని ధ్వంసం చేసిన సంఘటనలో స్థానిక టీఎన్జీవో నాయకుడు శ్రీహరితో కలిసి మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు వ్యతిరేక వార్తలు రాస్తే చట్టపరంగా వెళ్లాలి.. లేదా పత్రిక పరంగా ఖండించాలి.. అంతే తప్ప అప్రజాస్వామికంగా దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇలాంటి చర్యలను సహించ కూడదని, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాలు రాసే జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే ప్రజాసంఘాల ద్వారా అండగా ఉంటామని, వారి తరఫున పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కేపీ వాహనంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని కానీ జర్నలిస్టులు శాశ్వతం అని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనాలను సహించబోమని నిందితులు ఎవరైనా చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ఫుడ్ పాయిజన్ కలకలం

- 35 మంది విద్యార్థులకు అస్వస్థత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం:
- ఎంఎస్ఎఫ్ నాయకుడు నల్ల శ్రీకాంత్ జాంభవ్



**దేవరకొండ, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: దేవరకొండ నియోజకవర్గంలోని ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన గిరిజన విద్యార్థుల కుటుంబాలను కలచివేసింది. నిన్న సాయంత్రం భోజనంగా ఇచ్చిన చికెన్ తినిన అనంతరం విద్యార్థులకు వాంతులు, విరోచనాలు రావడంతో 35 మంది విద్యార్థులను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, "ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణం. హాస్టల్లో శుభ్రత లేకపోవడం, వారానికి ఒకసారి మాత్రమే మరుగుదొడ్లు శుభ్రం చేయడం, బాలికల హాస్టల్‌లో బాయ్స్ వర్కర్లు పనిచేయడం వంటి అంశాలు విద్యార్థుల్లో భయం కలిగిస్తున్నాయి" అన్నారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. "ఉచిత పథకాల మాటలు కాదు, నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. ప్రభుత్వం విద్యార్థుల బాగుకే ఖర్చు చేస్తే ఇటీవంటి ఘటనలు జరుగవు. పేద విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కోల్పోకుండా చూసుకోవాలి" అని హితవు పలికారు. "ఎల్లవేళలా విద్యార్థులకు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అండగా ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు కుమార్, ఉపేందర్, శివరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

- ఎలిగేడు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**ఎలిగేడు, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను ఎలిగేడు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి ఇంటికో బోనం చొప్పున మహిళలు నెత్తిన పెట్టుకొని, బైండ్ల పూజారుల డప్పు చప్పులు, శివసత్తుల పూనకాల నడుమ ప్రధాన రహదారి వెంట ఎల్లమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లారు. ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణ చేసి, అమ్మవారికి బోనం చెల్లించి నైవేద్యం సమర్పించారు. అనంతరం టెంకాయలు కొట్టి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు కురవాలని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు వేగోళపు నాగరాజు, సంఘ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# చంద్రగిరి నగర్‌లో కూన శ్రీశైలం గౌడ్ పర్యటన



**గాజులరామారం, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గాజులరామారం డివిజన్‌లోని చంద్రగిరి నగర్ కాలనీలో రూ.48 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణంకు మంజూరు లభించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అధికారులతో చర్చించి పనులు ప్రారంభించారు. బంగారి మైసమ్మ గుడి మార్గం నుంచి సీసీ రోడ్లు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో పర్యటించి స్థానికులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కారం చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ నితిన్ కబ్రా

**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జిల్లా కలెక్టర్ ను పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసిన నితిన్ కబ్రా మెడికల్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా నియమితులైన నితిన్ కబ్రా జిల్లా కలెక్టర్ గారిని కలవడంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల అభివృద్ధికి జిల్లా కలెక్టర్ గారి సలహాలు సూచనలు పాటిస్తూ సమన్వయంగా పనిచేస్తామని తెలిపారు.

# కరీంనగర్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా శివకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా గొట్టే శివకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ తరఫున అఫిలియేషన్ పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ రామ్, జనరల్ సెక్రటరీ ఆదిత్య, డెవలప్మెంట్ ఆఫీసర్ శేషు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "కరీంనగర్ జిల్లాలో రగ్బీ అభివృద్ధికి అవసరమైన అన్ని సహకారాలు అందిస్తాం. గ్రామీణ స్థాయిలో రగ్బీ విస్తరణకు శివకృష్ణ తగిన చర్యలు తీసుకుంటారు" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక పట్ల కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు నందెల్లి మహిపాల్, జనార్దన్ రెడ్డి, యువజన క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. "రాబోయే రోజుల్లో జిల్లా స్థాయిలో రగ్బీకి మరింత ప్రోత్సాహం లభించాలి" అని వారు అభిలషించారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

- పర్కిబండ, తుపాకులపల్లిలో లబ్దిదారులకు చెక్కుల అందజేత



**మనోహరాబాద్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ, తుపాకులపల్లి గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ యువజన నాయకుడు మంచ శ్రీరామ్ ఆధ్వర్యంలో, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సాకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కుమ్మరి చరణ్, గాంతీ ఎల్లం లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. లబ్దిదారులు తమ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బొల్లాబోయిన నర్సింలు, గాంతి ఆంజనేయులు, డప్పు లక్ష్మణ్, మంచి రమేష్, మంచి కుమార్, కాషా రాములు, రమేష్, మహేష్, శ్రీరాములు, అశోక్, క్రిష్ణ, బాలయ్య, ఎల్లయ్య, బుచ్చయ్య, సత్తయ్య, నాగరాజు, సత్యనారాయణ, యాదగిరి, శ్రీశైలం, ప్రవీణ్, వెంకటేష్, శ్రీకాంత్, నరేష్, నవీన్, వినోద్ సిద్దిరాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి తహసీల్దార్‌గా హన్మంతు శ్రీనివాస్ గౌడ్



**గుండ్లపల్లి, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గుండ్లపల్లి మండల తహసీల్దార్‌గా హన్మంతు శ్రీనివాస్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన స్వగ్రామం దేవరకొండ కావడంతో స్థానిక ప్రజలు, ప్రముఖులు, మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'స్థానికుడిగా బాధ్యతలు చేపట్టడం గుండ్లపల్లి అభివృద్ధికి దోహదపడుతుంది" అని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేలా పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాల్యం నుంచి కంప్యూటర్ విద్య పై పట్టు సాధించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి,జూలై 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
పిల్లలకు బాల్యం నుంచే కంప్యూటర్ విద్యపై పట్టు పెంచాలిని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. సోమవారం ఆయన జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి,పిల్లలకు బాల్యం నుంచే కంప్యూటర్ విద్యపై పట్టు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన కృత్రిమ మేధస్సు (ఎఐ) శిక్షణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఆదేశించారు. మంగళవారం కొత్తకోట, పెద్దమందడి మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి 3-5వ తరగతి విద్యార్థులకు నేర్పిస్తున్న కృత్రిమ మేధస్సు శిక్షణ తరగతులను కలెక్టర్ తనిఖీ చేశారు. పెద్దమందడి మండలంలోని మణిగిల్ల ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను విద్యార్థులకు వారు బోధిస్తున్న విధాలను అడిగి తెలుసుకున్నారు.

# వన మహోత్సవంలో భాగస్వామ్యమే పచ్చదనానికి పునాది

- నాగర్ కర్నూల్ జిల్లాలో 41 లక్షల మొక్కల లక్ష్యంతో సమగ్ర చర్యలు

**నాగర్ కర్నూల్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం తెలంగాణ వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొని కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, "పచ్చదనాన్ని పెంపొందిస్తూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర పర్యావరణం అందించాలనే సంకల్పంతో వన మహోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటి ప్రకృతిని కాపాడే యజ్ఞంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, "ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 41 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించాం. నర్సరీల్లో మొక్కల సిద్ధత, గుంతల తవ్వకం, అధికారుల సమన్వయం వంటి చర్యలు చేపట్టాం. గత ఏడాది లోటుపాట్లను గుర్తించి ఈసారి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటే పనులు కొనసాగుతున్నాయి" అని వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, "పర్యావరణ సమతుల్యం, వర్షాల సమయానికి కురిసేలా, జీవ కోటికి ప్రాణవాయువు అందించేలా మొక్కలు ఎంతో అవసరం. ప్రభుత్వం నిధులు వెచ్చిస్తూ మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి పరిరక్షణకు కృషి చేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, డీఈఓ రమేష్ కుమార్, కేజీబీవీ అధికారులు శోభారాణి, విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళల భద్రతపై అవగాహన కల్పించాలి






- తిమ్మాజీపేటలో షీ టీం ఆధ్వర్యంలో హ్యూమన్ ట్రాఫికింగ్, పోక్సో చట్టంపై సదస్సు

**తిమ్మాజీపేట, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం షీ టీం ఆధ్వర్యంలో హ్యూమన్ ట్రాఫికింగ్, పోక్సో చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యూమన్ ట్రాఫికింగ్ ఇంచార్జి సీఐ శంకర్, షీ టీం ఇంచార్జి విజయలక్ష్మి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత పాల్గొని విద్యార్థులకు కీలక అంశాలపై వివరించారు. సీఐ శంకర్ మాట్లాడుతూ, "నేడు మహిళలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుంటూ అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో కిడ్నాపింగ్, రేప్, ఈవ్ టీజింగ్ వంటి నేరాలు మహిళ సాధికారతకు ప్రధాన అవరోధంగా మారుతున్నాయి. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేయాలి, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. షీ టీం ఇంచార్జి విజయలక్ష్మి మాట్లాడుతూ, "ప్రధాన కూడలులు, మండల కేంద్రాల్లో షీ టీం నిరంతరం నిఘా ఉంచుతోంది. బాధితులు 100 లేదా 8712657676 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి" అని సూచించారు. భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ, "పోక్సో చట్టం ద్వారా పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. సామాజిక మాధ్యమాల ద్వారా మోసపోవడం వంటి అంశాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూఎస్ఐ రమాదేవి, సీసీఎస్ మెంబెర్ శేఖర్ గౌడ్, ఎంఈవో & జిహెచ్ఎం సత్యనారాయణ శెట్టి, షీ టీం మెంబెర్స్ వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా లోపాలతో కార్మికుడి మృతి

- మహేశ్వరం క్రషర్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి: ఏఐటీయూసీ



**మహేశ్వరం, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహేశ్వరం మండలంలోని రాక్ స్టోన్ క్రషర్ పరిశ్రమలో వాహనం ఢీకొనడంతో ఒడిషాకు చెందిన వికాస్ (25) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి. దత్తు నాయక్ స్పందిస్తూ, "కార్మికుల భద్రతను నిర్లక్ష్యం చేస్తున్న యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నైతం పవన్, ఏఐటీయూసీ నాయకులు రాజు, వేణు గౌడ్, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎస్సై దయాకర్ రెడ్డి మధ్యవర్తిత్వంతో మృతుని కుటుంబానికి రూ. 6.50 లక్షల పరిహారం, అదనంగా ఇన్సూరెన్స్ సాయం అందించనున్నట్లు యాజమాన్యం హామీ ఇచ్చింది.

# నుచ్చుగుట్ట, సాకిబండ తాండాల్లో కేంద్ర పథకాలపై అవగాహన



**ఆమనగల్, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆమనగల్ మున్సిపాలిటీ మూడవ వార్డు పరిధిలోని నుచ్చుగుట్ట, సాకిబండ తాండాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గిరిజన మోర్చా నాయకుడు నరేందర్ రాథోడ్, భూత్ అధ్యక్షుడు బాలు నాయక్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ చెక్కల లక్ష్మణ్, బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉజ్వల, ముద్ర, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన వంటి పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రం చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

**జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ బస్టాప్‌లో ఒక తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు పోలీసులు స్థానిక ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు అనారోగ్యం కారణంగా మరణించాడని చెప్పారు పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు . ఈ గుర్తు తెలియని వ్యక్తి తెలుపు పసుపు మరియు గులాబీ రంగు టీషర్ట్ ధరించాడని, నార్మల్ కలర్లో ఉన్నాడని ఫిర్యాదుదారుడు పేర్కొన్నాడు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# మండల కురుమ సంఘము నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కందుకూర్,జులై 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కురుమ సంఘము నూతన కమిటీ ఎన్నిక. కందుకూరు మండల కేంద్రంలో కురుమ సంఘము సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులు గా అచ్చన పాండు కురుమ ఆకుల మైలారం, ప్రధాన కార్యదర్శిగా సిద్దాల శ్రీనివాస్ కురుమ ముచర్ల గార్లని సంఘము సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అచ్చన పాండు మాట్లాడుతూ కురుమ కులస్థుల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తామన్నారు,




కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని నీతి నిజాయితీకి మరు పేరు ఉన్న కురుమలని అదే నిబద్ధత తో అన్ని రంగాలలో కురుమలు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల గౌరవ అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య కురుమ, బండ ఆంజనేయులు కురుమ, ఎగ్గిడి చిన్న ఐలయ్య కురుమ, బక్క మల్లేష్ కురుమ, గౌర ప్రభాకర్ కురుమ, బండ నర్సింహా కురుమ, సరికొండ జగన్ కురుమ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఏకుల మహేందర్ కురుమ,మోటే జంగయ్య కురుమ,ఎమ్మిడి జంగయ్య కురుమ, దొడ్డి కృష్ణ కురుమ,ఏకుల మల్లేష్ కురుమ, దేవయ్య కురుమ, మోటే రమేష్ కురుమ,శేఖర్ కురుమ,నర్సింహా కురుమ, కుమార్ కురుమ,శ్రీరామ్ కురుమ, జగదీష్ కురుమ, సత్యం కురుమ, కృష్ణ కురుమ,మండలం లోని అన్ని గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మిషన్ భగీరథ కూలి మృతి

**మెట్ పల్లి జులై 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

మెట్ పల్లి మండలంలో ఆరపెట శివారులో నిన్న సాయంత్రం అందాజ 05:00 గంటల సమయంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల కాంట్రాక్టర్ అయినా ఓర్సు ఏడుకొండలు అనే కాంట్రాక్టర్ వద్ద కూలీ పని చేసే బయ్యని నవీన్ కుమార్ S/O కిష్టయ్య, వయస్సు 28, %ాజ%- మాల, %=/శీ% సర్దల్ పూర్ (%జ%), ఎల్లారెడ్డి కామారెడ్డి కి చెందిన అతను రోజు లాగే పైపులు బిగించుటకు వెల్డింగ్ చేస్తుండగా అక్కడ గల బురద మట్టి వలన అతడి కాలు జారి ప్రమాదవశాత్తు అక్కడ గల కరెంట్ స్విచ్ బోర్డు పై కాలు పడగా కరెంట్ షాక్ తగిలింది. అతన్ని వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్య లోనే చనిపోయాడు అని మృతుని యొక్క భార్య అయినా నాగమణి ఇచ్చిన పిర్యాదు మేరకు ఈరోజు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టడం జరిగిందని ఎస్ ఐ పి. కిరణ్ తెలియజేసారు.



# ఉపాధి పనులపై నాలుగో విడత సామాజిక ప్రజావేదిక




**కడ్తాల్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో రైతు వేదికలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై నాలుగో విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీ ఆర్డీవోలు శ్రీలలిత , సుభాషిణి పాల్గొన్నారు, 2024 ఏప్రిల్1 నుంచి 2025 మార్చి 31 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. వారు మాట్లాడుతూ రిజిస్టర్లను నిర్వహణ తప్పనిసరి చేయాలని వారు అన్నారు. వనమహోత్సవంలో మొక్కలు నాటాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఈజీఎస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యంగా ఉన్న డ్రైనేజ్ పునర్నిర్మాణ పనులు చేపట్టిన వాటర్ వర్క్స్...



**అంబర్పేట్, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బాగ్ అంబర్పేట్ డివిజన్ మల్లికార్జున నగర్ పోచమ్మ దేవాలయం వీధిలో రాబోయే బోనాల పండుగ రోజున భక్తులు నడిచే రోడ్డులో అసౌకర్యంగా ఉన్న డ్రైనేజ్ మ్యానువల్స్ పునర్నిర్మాణ పనులు చేపట్టాలని మల్లికార్జున నగర్ బస్తి కమిటీ అధ్యక్షులు చుక్క జగన్, వాటర్ వర్క్స్ మేనేజర్ మాజీద్ కు తెలియజేశారు. వెంటనే స్పందించిన డ్రైనేజ్ సూపర్వైజర్ ను పనులు మొదలుపెట్టించడం జరిగింది. ఇదే విధంగా రాబోయే పండుగను దృష్టిలో ఉంచుకొని బాగ్ అంబర్పేట్ డివిజన్ లోని వివిధ ప్రాంతాలలో ఉన్న దేవాలయాల దగ్గర ఆ చుట్టుపక్క వీధులలో గుంతలుగా ఉన్న రోడ్లను ప్యాచ్ వర్క్ పనులు చేయాలని, వెలగని వీధి దీపాలను మరమ్మతులు పనులు చేపట్టాలని, తాత్కాలికంగా ఏర్పాటు చేసే ఎల్ఈడీ లైట్లు కావలసిన ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని కోరుతూ మల్లికార్జున నగర్ బస్తి కమిటీ అధ్యక్షులు చుక్క జగన్ జిహెచ్ఎంసి అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. పనులను పర్యవేక్షించిన వారిలో మల్లికార్జున నగర్ బస్తివాసులు బోనం వెంకన్న, మద్దూరి శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పీఆర్సీ అమలుపై తపస్ డిమాండ్

- కేజీబీవీ టీచర్లకు కనీస వేతన స్కేల్ ఇవ్వాలి: పూజారి రమేశ్




**ఇబ్రహీంపట్నం, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం మండలంలోని పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ్ ప్రభుత్వాన్ని పలు కీలక అంశాలపై డిమాండ్ చేశారు. నూతన పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, కేజీబీవీ టీచర్లకు కనీస వేతన స్కేల్ వర్తింపజేయాలని, సమ్మె కాలపు వేతనాలు, పెండింగ్ డిఏలు, బిల్లులు చెల్లించాలని, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తపస్ సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో వడ్ల రాజేందర్, రాపోల్ ప్రవీణ్ కుమార్, రవీందర్, రాము, మహేష్, వెంకట రమణ, నివేదిత, నందిత, జ్యోతి, సంజీవ రాణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐగా శ్రవణ్ కుమార్‌కు పదోన్నతి



**ఎలిగేడు, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎలిగేడు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రవణ్ కుమార్‌కు ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వయంగా ఆయనకు స్టార్ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు శ్రవణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతితో మరింత బాధ్యతతో సేవలందించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ శాఖలో శ్రద్ధగా పనిచేస్తే గుర్తింపు తప్పదని ఆయన పేర్కొన్నారు.

# రైతు సంక్షేమ పథకాలపై కమిషన్ సమీక్ష

## నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో అధికారుల క్షేత్ర స్థాయి పర్యటన






**హైదరాబాద్, జూలై 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రైతు భరోసా, రైతు రుణ మాఫీ వంటి పథకాల అమలుపై స్థాయిని అంచనా వేయాలని, వాటి ప్రభావాన్ని ప్రత్యక్షంగా రైతుల నుంచి తెలుసుకోవాలన్న లక్ష్యంతో వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ అధికారుల బృందం మూడు జిల్లాల్లో పర్యటించింది. కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి ఆదేశాల మేరకు అధికారులు నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని వివిధ మండలాల్లో రైతులతో ముఖాముఖి చర్చలు జరిపారు. పథకాల అమలులో ఎదురవుతున్న సవాళ్లు, రైతుల అభిప్రాయాలు, క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవాలను అధ్యయనం చేసి, కమిషన్‌కు నివేదిక సమర్పించనున్నారు. నల్గొండ జిల్లాలో పస్నూర్, నాంపల్లి మండలాల్లో మరియు రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో జె. శ్రావణి, బి. రాజితలు పర్యటించి రైతులతో సమావేశమయ్యారు. రైతు భరోసా పథకం ద్వారా లభిస్తున్న ఆర్థిక సహాయం ఉపయుక్తంగా మారిందని రైతులు తెలిపారు. సిద్దిపేట జిల్లా తోగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట క్లస్టర్‌లో మహేష్ నాయిక్ పర్యటించి రైతులతో చర్చించారు. మూడు జిల్లాల్లో నిర్వహించిన ఈ పర్యటనలు విజయవంతంగా ముగిశాయి. రైతుల సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను కమిషన్ బృందం విపులంగా నమోదు చేసింది. త్వరలోనే కమిషన్‌కు సమర్పించనున్న నివేదిక ఆధారంగా ప్రభుత్వం మరింత సమర్థవంతమైన అమలు చర్యలకు శ్రీకారం చుట్టనుంది.

# బీసీల మహా ధర్నాలో పాల్గొన్న ప్రేమ్ కుమార్ గౌడ్



**కేశంపేట్,జులై 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలం, కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ఇందిరా పార్క్, హైదరాబాద్ బీసీ రాజకీయ హక్కుల సాధన కోసం బహుజన గళం వచ్చే స్థానిక సంస్థల్లో 42% పర్సెంట్ రిజర్వేషన్ చట్టబద్ధత కోసం బీ.సీ లకు రాజ్యాంగబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించాలన్న సంకల్పంతో, బీ సీ కుల సంఘాల జెఏసి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించిన బీసీ మహాధర్నా గంభీరంగా జరిగింది.ప్రతి సభలో బి.సి. రిజర్వేషన్లు ప్రతి బల్లపై పార్లమెంట్ లో బి.సి. చర్చ బీసీ కుల సంఘాల జెఏసి నాయకత్వం ఏక్తా శక్తి భరోసా స్థానిక సంస్థలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ ఈ ధర్నాలో కేంద్ర బిందువైంది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, కార్పొరేషన్లు వంటి ప్రతి స్థానిక సంస్థలో బీసీలకు సరైన స్థాయిలో రాజకీయ హక్కు కల్పించాలి. బీ.సీ వర్గాలు ఓటు వేయడానికే పరిమితమవకూడదు పాలనలో భాగస్వామ్యం కలిగి ఉండాలి అనే స్పష్టమైన సందేశం వెలువడింది. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు బీ.సీ ల జనాభాకు అనుగుణంగా, కనీసం 42% రిజర్వేషన్లు రాజకీయ, పాలనా వ్యవస్థలో కల్పించాలని డిమాండ్ చేశారు.ఇది ఓ సామాజిక ఉద్యమం కాదు ఇది రాజకీయ సమానత్వం కోసం సాగుతున్న న్యాయ పోరాటం. ఈ కార్యక్రమంలో యువనేత రవీందర్ యాదవ్ , ఏఎంసి మాజీ చేర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ ,యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ , మాజీ ఎంపీటీసీ మల్లేష్ , మాజీ సర్పంచ్ శ్రీను , గణేష్ , నరేష్ , దశరథ్, సుభహన్ , శ్రీశైలం , అరవింద్ , అసిఫ్ , భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జట్రాపోల్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

- పకడ్బందీ ఏర్పాట్లకు అధికారులకు మంత్రి జూపల్లి సూచనలు



**కొల్లాపూర్, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని జట్రాపోల్ గ్రామంలో ఈనెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. పెంట్లవెల్లి మండలంలోని సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఇతర అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రిగా తొలిసారి వస్తున్నారని, మండలాల ప్రజలు భారీగా హాజరవుతారని తెలిపారు. సభా వేదిక విస్తీర్ణం, హెలిప్యాడ్, ప్రజల రాకపోకలకు అనుగుణంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. సభా స్థలంలో అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. పర్యటన సందర్భంగా 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న కార్పొరేట్ స్థాయి ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 2500 మంది విద్యార్థులకు ఈ పాఠశాల విద్యా అవకాశాలు కల్పించనుంది. జట్రాపోల్ గ్రామంలోని సర్వే నంబర్లు 176, 177లోని 22 ఎకరాల భూమిలో నిర్మాణం జరగనుందని మంత్రి తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఐక్యతతో ముందుకు సాగితే రాజ్యాధికారం తథ్యం





- ఎంపీ వద్దిరాజు ....
- ఓరియంటేషన్ శిక్షణ తరగతులకు అధ్యక్షత వహించిన పుటం పురుషోత్తం రావు...
- సుప్రజా గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత తూడి ప్రవీణ్ ఘన సత్కారం....

**చందానగర్, జులై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మున్నూరుకాపు సంఘం ఒక రోజు ఓరియేంటేషన్ శిక్షణా శిబిరంలో ఐక్యత, క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్షతో ముందుకు సాగితే బహుజనులకు రాజ్యాధికారం సిద్ధించడం తథ్యమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఇందుకుగాను మనమందరం మరింత ఐకమత్యంతో ఇతర కులాల వారితో స్నేహంగా, పరస్పర సహకారంతో స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుద్దామని పిలుపునిచ్చారు. మున్నూరుకాపు సంఘం తెలంగాణ ఆధ్వర్యాన మంగళవారం ఒకరోజు ఓరియేంటేషన్ శిక్షణా శిబిరం ఏర్పాటైంది. హైదరాబాద్ చందానగర్ లోని సుప్రజా హెూటల్ లో జరిగిన ఈ కార్యక్రమం సంఘం అధ్యక్షులు సర్థార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ అధ్యక్షత వహించగా, ఎంపీ రవిచంద్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలకు దిశానిర్దేశం చేశారు. మన సంఘంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారున్నారని, అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతంగా జరిగాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినందున మూడేళ్ల వరకు అటువైపుగా ఆలోచించకుండా సంఘం బలోపేతానికి, అభ్యున్నతికి పని చేద్దామన్నారు. పదవుల కోసం కాకుండా పని చేయడంపైనే దృష్టి సారించవలసిందిగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా జనగణన, కులగణన జరిగిన తర్వాత చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్స్ మహిళలతో పాటుగా అమలు కావడం అనివార్యమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఆ ఫలాలను అందిపుచ్చుకునేందుకు మనమందరం సంసిద్ధంగా ఉండాలన్నారు. మన సంఘం అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వీ.ప్రకాష్, సీ.విఠల్, రౌతు కనకయ్యల నేతృత్వంలో భారత రాజ్యాంగం మాదిరిగా మంచి విధి విధానాలను రూపొందించుకున్నదని ఎంపీ రవిచంద్ర వివరించారు. నాగార్జునసాగర్ లో జరిగిన రెండు రోజుల శిక్షణా శిబిరం గురించి తెలుగు రాష్ట్రాలలో గొప్ప చర్చకు దారితీసిందని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ఇదేవిధమైన శిక్షణా శిబిరాలు మున్ముందు మరిన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిబిరంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వీ.ప్రకాష్, సీ.విఠల్, రౌతు కనకయ్య, సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్, ప్రముఖ కవి, రచయిత జూలూరు గౌరీశంకర్ తదితర ప్రముఖులు మాట్లాడారు. కార్యక్రమంలో అపెక్స్ కౌన్సిల్ సభ్యులు గాలి అనిల్ కుమార్, మీసాల చంద్రయ్య, సత్తు మల్లేష్, సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచె సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ జే.ఏన్.వెంకట్, చల్లా హరిశంకర్, బుక్కా వేణుగోపాల్, మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క, బత్తుల సిద్ధేశ్వర్, లవంగాల అనిల్, వాసాల వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహాన్ని, స్థలాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి విముక్తి చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సర్థార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అపెక్స్ కౌన్సిల్ సభ్యులు, సుప్రజా గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత తూడి ప్రవీణ్, జూలూరు గౌరీశంకర్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ", "జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

## బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలి



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని షెడ్యూల్ 9లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కుల జనగణన చేపట్టి, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, విద్య, ఉపాధి, పరిశ్రమల అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి కేదారి, పిట్టల సమ్మయ్య, జి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల మహా ధర్నాకు గంగుల కమలాకర్ నేతృత్వంలో తరలిన శ్రేణులు



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో నిర్వహించనున్న మహా ధర్నాలో పాల్గొనేందుకు కరీంనగర్ నియోజకవర్గం నుండి సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి, శాసనసభ్యులు గంగుల కమలాకర్ బయలుదేరారు.

## క్రిప్టో మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
క్రిప్టో కరెన్సీ మోసాలపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వందల కోట్ల రూపాయలు చేతులు మారి ప్రజలు మోసపోయారని, బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, వారు ఏ పార్టీలో ఉన్నా విచారణ జరిపి న్యాయం చేయాలని ఆయన కోరారు. మోసపోయిన ప్రజల సొమ్మును రికవరీ చేసి తిరిగి అందించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని బీజేపీ తరఫున డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మాజీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్- ఏ లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం



**కుత్బుల్లాపూర్, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని శ్రీరామ్ నగర్- ఏ కాలనీలో రూ.49 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణంకు మంజూరు లభించింది. కాలనీవాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో చర్చించి పనులు ప్రారంభించారు. బస్తీ ప్రాంతాన్ని సందర్శించిన ఆయనకు స్థానికులు శాలువాతో సత్కారం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ పునరుద్ధరణ



**కుత్బుల్లాపూర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ ప్రాంతంలోని కెవిఆర్ వ్యాలీలో శ్రీ శ్రీ శ్రీ పాలెం పోచమ్మ తల్లి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడింది. ఆలయ పునరుద్ధరణ సందర్భంగా కెవిఆర్ వ్యాలీ కమిటీ ఆహ్వానంతో ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం అమ్మవారిని ప్రార్థించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని అలంకరించిన స్పాన్సర్ లక్ష్మా రెడ్డి, గోపాల్ పద్మ రావుతో పాటు కెవిఆర్ వ్యాలీ అధ్యక్షులు మనోజ్ రెడ్డి, రాజేష్, కిరణ్ రెడ్డి, కమిటీ సభ్యులు శివరామ కృష్ణ రెడ్డి, సుజిత్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, హరి వర్ధన్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు సమిష్టిగా పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## మహాముత్తారం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబు శ్రీకారం



**మంథని, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభా వ్యవహారాలు శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని, రూ.73.50 లక్షలతో నిర్మించిన సహకార గోదాము, కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆధునిక సదుపాయాలతో రూపొందిన ఈ భవనాలు మండల పరిపాలనకు, వ్యవసాయ సహకార సేవలకు ఎంతో ఉపయోగకరంగా నిలవనున్నాయని పేర్కొన్నారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి, మహిళలకు టైలరింగ్‌లో మెలకువలు నేర్పేందుకు అనుభవజ్ఞులతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీనివాస రావు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, పిఏసీఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, సిఈఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ దూసుకెళ్తోంది



**జమ్మికుంట, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బరిలో దిగనుందని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. జమ్మికుంటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పార్టీ శ్రేణులు తగిన సిద్ధతతో ముందుకెళ్తున్నారని వివరించారు. గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పటికీ అర్హులకు పంపిణీ చేయకపోవడం బాధాకరమని అన్నారు. పేదల సమస్యలపై అలసత్వం కొనసాగితే, సిపిఐ ఆధ్వర్యంలో ఇండ్లను ఆక్రమించి అర్హులైన వారికి అందిస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో గజ్జి ఐలయ్య, మాదారపు రత్నాకర్, బొజ్జం రామ్ రెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై ముస్లిం కోటా వివాదం

- బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



**సిరిసిల్ల, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం కేటాయించడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. 51 శాతం బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మిగిలిన 10 శాతం ముస్లింలకు ఇవ్వడం అన్యాయమన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని, బీసీలకు పూర్తి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు.

## ఆపన్నులకు అండగా వాసవి ట్రస్ట్ సేవా కార్యక్రమాలు



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వాసవి ట్రస్ట్ చేపట్టిన లక్ష రూపాయల ఆర్థిక సహాయ కార్యక్రమం రెండవ నెలకు చేరుకుంది. సంకష్ట హరచతుర్థిని సందర్భంగా 17 కుటుంబాలకు వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని సహాయం అందించారు ట్రస్ట్ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్.అశోక్ నగర్‌లోని వాసవి ఆలయ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ, ట్రస్ట్ సభ్యులు, దాతలు పాల్గొన్నారు. లబ్ధిదారులకు నగదు అందజేస్తూ, వారి బాధలను కొంతవరకు తగ్గించగలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే నెలల్లో సహాయాన్ని రెండు లక్షల రూపాయలకు పెంచే లక్ష్యంతో ట్రస్ట్ ముందుకు సాగుతోంది. అనంతరం గణపతి అభిషేకం, తీర్థప్రసాదం, అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 1000 మంది భక్తులు పాల్గొన్నారు.

## బధిర విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

• కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బధిర విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించేందుకు వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించిన ఆమె, కుట్టు మిషన్, కంప్యూటర్ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు ముగ్గురు ఒకేషనల్ టీచర్లను నియమించామని చెప్పారు.విద్యార్థులకు సైన్ లాంగ్వేజీ శిక్షణతో పాటు, ఆసుపత్రి సిబ్బందికి కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తరగతి గదులు, సైన్స్ ప్రయోగశాల ఆధునీకరణకు సూచనలు చేశారు. కార్యక్రమంలో కృపారాణి, జైపాల్ రెడ్డి, కమల తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు దత్తత ప్రోత్సాహం

• కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రత్యేక అవసరాలున్న చిన్నారులను దత్తత తీసుకోవడంలో స్థానికులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. యూఎస్ఏ దంపతులు ఐదేళ్ల లోపు చిన్నారిని దత్తత తీసుకునేందుకు దరఖాస్తు చేయగా, కలెక్టర్ వారితో వెబినార్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. బాలసదనంలోని చిన్నారిని చూపించి, తదుపరి ప్రక్రియ కోసం నివేదికను దౌత్య కార్యాలయానికి పంపనున్నారు. ఇంతకుముందు కరీంనగర్ శిశు గృహ నుండి దత్తత పొందిన దంపతులకు కలెక్టర్ చేతుల మీదుగా దత్తత ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ దుర్ధన పర్వీన్, పి.ఓ తిరుపతి, మేనేజర్ తేజస్వి పాల్గొన్నారు.

## దిన పత్రికల తరహా మ్యాగజైన్స్ కు ప్రకటనలు జారీ చేయాలని వినతి

**జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్): హైదరాబాద్ ప్రతినిధి**
సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ను తెలంగాణ మ్యాగజైన్స్ అసోసియేషన్ జేఏసీ తరపున మంగళవారం సమాచార శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ దినపత్రికలకు ఏ విధంగా అయితే (ప్రకటనలు) అడ్వర్టైజ్మెంట్ జారీ చేయడం జరుగుతుందో మ్యాగజైన్స్ కు కూడా అదేవిధంగా ప్రకటనలు జారీ చేయాలని కోరడం జరిగింది డిప్యూటీ డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో రమావత్ ధర్మానాయక్,మహమ్మద్ నజీమ్,సి.దస్తయ్య,ఏలే పురుషోత్తం,డి.శ్రీను నల్ల యాదయ్య తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు

## జంబోరిలో సేవలందించిన సదయ్యకు సన్మానం




**హైదరాబాద్, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తమిళనాడులో జరిగిన జాతీయ వజ్రోత్సవ జంబోరిలో సేవలందించిన కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ అడిగొప్పుల సదయ్యను విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మెమొంటోతో సన్మానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర ఎక్సిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ ఘనత లభించింది. స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, దేశభక్తి పెంపొందించేందుకు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో యూనిట్లు ఏర్పాటు చేస్తామని నికోలస్ తెలిపారు.

## అంబులెన్స్ డ్రైవర్లకు ట్రాఫిక్ కౌన్సిలింగ్



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రభుత్వ ఆసుపత్రి రహదారిపై అంబులెన్స్‌లను అడ్డదిడ్డంగా నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, డ్రైవర్లకు కౌన్సిలింగ్ అవసరమైందని ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి తెలిపారు. మంగళవారం ఆసుపత్రి వద్ద అంబులెన్స్ డ్రైవర్లకు స్వయంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. అత్యవసర సేవల్లో ఉన్నా, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని, రోడ్డు పక్కన మాత్రమే ఆగాలని సూచించారు. స్పెషల్ డ్రైవ్‌లో అంబులెన్స్‌లలో వైద్య సామాగ్రి, ఫస్ట్ ఎయిడ్ కిట్ తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాస్టర్ ప్లాన్‌తో వేగవంతమైన అభివృద్ధి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
షాద్ నగర్, కొత్తూర్ మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాస్టర్ ప్లాన్ ద్వారా సమస్యలను సత్వరంగా పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. పార్కులు, రహదారుల విస్తరణ, విద్యుత్, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు వంటి అంశాలపై చర్చించారు. ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు .

## బండి సంజయ్‌ను కలిసిన గురుద్వారా నూతన కమిటీ సభ్యులు



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కరీంనగర్ గురుద్వారా నూతన కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సర్దార్ హర్మిందర్ సింగ్, జనరల్ సెక్రటరీ సర్దార్ యస్పాల్ సింగ్‌లకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.సిక్కు కమ్యూనిటీ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన కమిటీ సభ్యులకు, వీలైనంతవరకు పరిష్కారం కోసం కృషి చేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బల్బీర్ సింగ్, నాయకులు సర్దార్ రవీందర్ పాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యమా?

• అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**బడంగ్ పెట్,జులై 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ, మామిడిపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను నిలదీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల నుంచి స్పందన లేకపోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, పనులు నత్తనడకన సాగితే ఎలా సాగుతుంది? బాధ్యతగల వైఖరిని ప్రదర్శించాలి," అంటూ అధికారులను ఆమె హెచ్చరించారు. డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సరఫరా, ఎస్ఎన్‌డీపీ నాలా వంటి కీలక అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. నాణ్యతకు లోటుపడకుండా, వేగంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డిఈ వెంకన్న, ఏ ఈ హరీష్, ఏవో అరుణ, డిపిఓకిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు వినయ్ సంపత్, రాకేష్, కళ్యాణ్, ఎస్సై యాదగిరి, మేనేజర్ నాగేశ్వరరావుతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై కాంగ్రెస్ నిర్లక్ష్యం: బీజేపీ విమర్శ



**హుజురాబాద్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. 2018లో ప్రారంభమైన హాల్ నిర్మాణం నేటికీ పూర్తి కాకపోవడం, రెండో విడత దళిత బంధు నిధుల విడుదల ఆలస్యం, దళితుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేయడం లేదని, హుజురాబాద్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చేప పిల్లల ఉత్పత్తిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

– కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మానేయ జలాశయం సమీపంలోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేపల ఉత్పత్తి ప్రక్రియను జీవశాస్త్రం విద్యార్థులకు క్షేత్రస్థాయిలో పరిచయం చేయాలని సూచించారు. తల్లి చేపల నుండి గ్రుడ్ల ఉత్పత్తి, వాటి సంరక్షణ, రైతులకు పంపిణీ వరకు జరిగే దశలను మత్స్యశాఖ అధికారులు వివరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు పీఎంఎంఎస్ పథకం ద్వారా చేపల చెరువులు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తే ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. మత్స్యశాఖ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాలకు అనుకూలంగా వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉండూరు పి.ఎ.సి.చైర్మన్ గా బచ్చల..

• శుభాకాంక్షలు తెలిపిన నిమ్మకాయల, చీకట్ల...

**కాకినాడ జిల్లా జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సార్లకోట మండలం ఉండూరు గ్రామానికి చెందిన బచ్చల వెంకటరమణ(జెమీ) ఉండూరు పి.ఎ.సి.ఎస్ చైర్మన్‌గా ఎంపికయిన శుభ సందర్భంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప కుమారడు టీడీపీ యువనేత నిమ్మకాయల రంగనాగ్,
పనసపాడు గ్రామ సర్పంచ్ చీకట్ల వెంకటేష్ లు,పుష్ప గుచ్చెమ్ తో శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికీ టీడీపీ పార్టీలో గుర్తింపు ఉంటుంది అనడానికి ఇదే నిదర్శం అన్నారు.

# కేరళలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కలకలం..

## 26 కు పెరిగిన మృతుల సంఖ్య..!



**కేరళ జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేరళ లో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాధి కలకలం రేపుతోంది. గడిచిన వారం రోజులలో ఈ వ్యాధి బారినపడి 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో ఈ ఏడాది ఇప్పటివరకు జపనీస్ ఎన్‌సెఫలైటిస్ బారినపడి మరణించిన వారి సంఖ్య 26కు పెరిగింది. కేరళ ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి.కేరళలోని మొత్తం 35 జిల్లాలకుగాను 33 జిల్లాలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ ప్రభావం చూపుతోంది. కేవలం దిమా హసావో, హెయిలకండి జిల్లాల్లో మాత్రమే ఆ వ్యాధి ప్రభావం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో కేరళ ప్రభుత్వం అన్ని జిల్లాల ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసింది. దేశంలోని మొత్తం జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులలో ఒక్క కేరళలోనే 50 శాతం ఉన్నాయని తెలిపింది.ప్రస్తుతం రాష్ట్రంలో 300 జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులు ఉన్నాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఈ వ్యాధి 10 లోపు పిల్లలపై, 60 ఏళ్ల పైబడిన వృద్ధులపై ఎక్కువ ప్రభావం చూపుతుందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్



**న్యూఢిల్లీ జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూలియస్ బేర్ వార్షిక నివేదిక ప్రకారం.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్ నిలిచింది. వరుసగా మూడో ఏడాది ఈ ఘనతను సింగపూర్ దక్కించుకోవడం విశేషం. మరోవైపు రెండో స్థానంలో ఉన్న హాంగ్‌కాంగ్‌ను పక్కకు నెట్టి ఆ స్థానాన్ని లండన్ కైవసం చేసుకుంది. హాంగ్‌కాంగ్ మూడో స్థానానికి పరిమితమైంది. కనీసం 1 మిలియన్ డాలర్ల బ్యాంక్ బ్యాలెన్స్ కలిగిన వ్యక్తులు కొనుగోలు చేస్తున్న వివిధ రకాల ఉత్పత్తులు, వారు అనుభవిస్తున్న విలాసాల ఆధారంగా.. వారి జీవన వ్యయాన్ని జూలియస్ బేర్ లైఫ్‌స్టైల్ ఇండెక్స్ విశ్లేషించి.. ఈ నివేదికను తయారు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి– మార్చి మధ్య డేటాను పరిగణనలోకి తీసుకున్నట్లు జూలియస్ బేర్ వెల్లడించింది.

**టాప్ 10 ఖరీదైన నగరాలు ఇవే:**
సింగపూర్ 2. లండన్ 3. హాంగ్‌కాంగ్ 4. షాంఘై 5. మొనాకో 6. జ్యూరిచ్ 7. న్యూయార్క్ 8. పారిస్ 9. సావో పౌలో 10. మిలాన్.

# ట్రంప్ 100శాతం సుంకాలపై రష్యా కౌంటర్



**న్యూఢిల్లీ జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించకుంటే 100శాతం సుంకాలు విధిస్తామన్న అమెరికా అధ్యక్షులు ట్రంప్ బెదిరింపులపై రష్యా మంగళవారం స్పందించింది. రష్యా ఎగుమతుల కొనుగోలుదారులపై ఆంక్షలు, బెదిరింపులు సహా అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఇటీవలి ప్రకటనలు తీవ్రమైనవి, విశ్లేషణ అవసరమని రష్యా ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "ట్రంప్ ప్రకటనలు చాలా తీవ్రమైనవి. వాటిలో కొన్ని తమ అధ్యక్షుడు పుతిన్‌ను వ్యక్తిగతంగా ఉద్దేశించి చేసినవి. ట్రంప్ ప్రకటనను విశ్లేషించేందుకు కొంత సమయం అవసరం. పుతిన్ కచ్చితంగా స్పందిస్తారు" అని అన్నారు. ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలు పంపిణీ చేస్తామని ట్రంప్ సోమవారం హెచ్చరించిన సంగతి తెలిసిందే.ఈ ప్రకటనపై కూడా డిమిత్రి స్పందిస్తూ.. వాషింగ్టన్, నాటో దేశాల్లో ముఖ్యంగా బ్రస్సెల్స్‌లో తీసుకుంటున్న నిర్ణయాలను ఉక్రెయిన్ నుండి శాంతికి సంకేతంగా కాకుండా యుద్ధాన్ని కొనసాగించేందుకు సంకేతంగా భావిస్తోందని అన్నారు. ఉక్రెయిన్‌తో ప్రత్యక్షంగా చర్చలు జరిపేందుకు రష్యా సిద్ధంగా ఉందని, తదుపరి చర్చలు ఎప్పుడపు జరగవచ్చనే అంశంపై ఉక్రెయిన్ నుండి సంకేతం కోసం తాము వేచి చూస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు.

# రాజకీయ పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షనీయం





ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...
శిక్షణ తరగతులు విజయవంతం ...
రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు...

**చందానగర్, జూలై 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కులమతాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగుతేనే రాజకీయ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మున్నూరు కాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామనీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందని అన్నారు. చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో మంగళవారం మున్నూరు కాపు లకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సుకు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహించామని అన్నారు. మున్నూరు కాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. ఆత్మ గౌరవ భవనం కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలు తిరిగి మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, అదే విధంగా అందులో మున్నూరు కాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్ లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుందని అన్నారు. వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం మున్నూరు కాపు సంఘానికే గర్వకారణం అని అన్నారు. టిపిసీసీ పిసి మాజీ సభ్యులు విటల్, జలమండలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు రౌతు కనకయ్య, మున్నూరు కాపుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ ససాలా ఓరియంటేషన్ శిక్షణా తరగతులలో వివిధ అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు మరియు సుప్రజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత తూడి ప్రవీణ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డాక్టర్ బుక్క వేణుగోపాల్, డాక్టర్ జెఎన్ వెంకట్, చల్లా హరిశంకర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ, కోశాధికారి సత్యనారాయణ ప్రసంగించగా, ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లు రాష్ట్రంలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నప్పుడు కిరాయి తీసుకుని సైకిల్ తొక్కేవాణ్ని





(మొదటి తరువాయి)

పోయాయి. జై సంజయ్... జై జై బండి సంజయ్ అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులంతా కలిసి సిరిసల్ల పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగిస్తూ ఏమన్నారంటే....ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గిఫ్ట్ ఈ సైకిల్. ముఖ్యంగా విద్యా, వైద్య రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని మోదీ నిత్యం చెబుతున్నారు. ఆ స్ఫూర్తితోనే సైకిళ్ల పంపిణీ చేపట్టిన. విద్యార్థులకు ఏ ఆస్తి ఉండదు. వారికి సైకిల్ మొట్ట మొదటి ఆస్తి. ఆ మొదటి ఆస్తిని విద్యార్థులకు సమకూర్చడం చాలా సంతోషం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే సైకిళ్ల పంపిణీ చేపట్టినం. ముఖ్యంగా టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులుంటాయి. సరైన రవాణా సౌకర్యం లేకపోవడంవల్ల స్పెషల్ క్లాసులు మిస్సవుతున్నారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకునే ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తున్న. ఇవి బతుకమ్మ చీరల్లేక క్వాలిటీ లేనివి కావు. ఇవి బ్రాండెడ్ సైకిల్. గతంలో అధికారులకు ఎంతో మంచి చేయాలని భావించినా అప్పటి ప్రభుత్వం స్పందించకపోయేది. అధికారులు సహకరించకపోయేవాళ్లు. ఇప్పుడా ఆ పరిస్థితి లేదు. అధికారులు సహకరిస్తున్నారు. అందుకే సైకిళ్లను పంపిణీ చేస్తున్నం. వచ్చే ఏడాది కూడా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. ఎంపీగా ఉన్నంత కాలం సైకిళ్లను పంపిణీ చేస్తా. దీంతోపాటు ఎల్ కేజీ నుండి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ పేరుతో బ్యాగు, వాటర్ బాటిల్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేస్తా. ఇది ప్రభుత్వ స్కీం కాదు. నా దగ్గరకు వచ్చే సంస్థల సహకారంతో సీఎస్సార్ నిధులను సేకరించి సైకిళ్లను కొనుగోలు చేసినం. నేను చిన్నప్పుడు మీలాగే ఇబ్బందులు పడ్డా. సొంత సైకిల్ కూడా లేకుండే. మాది పేద కుటుంబమే. కానీ సైకిల్ తొక్కాలనే ఆశ ఉండేది. అప్పుడు గంటకు 15 పైసల చొప్పున కిరాయికి తీసుకుని సైకిల్ తొక్కేటోడిని. ఆ పైసలకే నానా ఇబ్బంది పడేవాడిని. ఆ ఇబ్బంది మీకు రాకూడదనే ఉద్దేశంతోనే సైకిల్ పంపిణీ చేస్తున్నం.అంబేద్కర్ ఎంత గొప్పవాడో మీకు తెలుసు. ఆయన అనేక ఇబ్బందులు పడ్డారు. తినడానికి తిండి లేకపోయినా, అంటరానివాడంటూ హేళన చేసినా వాటిని అధిగమిస్తూ ఉన్నత చదువులు చదువుకుంటూ గొప్ప రాజ్యాంగాన్ని అందించారు. ఇక్కడున్న కలెక్టర్ ఉత్తర ప్రదేశ్ నుండి వచ్చారు. బాగా చదువుకుని ఈ స్థాయికి వచ్చారు. కొన్ని విషయాల్లో కఠినంగా ఉంటారు. ప్రజలకు మంచి సేవ చేస్తున్నారు. మహారాష్ట్రలోని వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి జిల్లా ఎస్పీ మహేశ్. ఏ కోచింగ్ తీసుకోకుండా కష్టపడి చదువుకుని సివిల్స్ కు ఎంపికై ఐపీఎస్ కు ఎంపికయ్యరు. వీళ్లను విద్యార్థులంతా స్ఫూర్తిగా తీసుకోవాలి. పట్టుదల, ప్రణాళిక, క్రమశిక్షణ ఉంటేనే మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరు. పుస్తకాలు చదవేటప్పుడు తల దించుకుని చదవాలి. అమ్మనాన్నల కష్టాన్ని గుర్తు చేసుకోవాలి. ఉన్నత స్థాయికి చేరుకుని దేశానికి సేవ చేయాలి. నేను చిన్నప్పుడే ఆర్ఎస్ఎస్ శాఖకు వెళ్లేటోడిని. అప్పుడే దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్న. అనుకున్నది సాధించిన. మీరు కూడా మీ లక్ష్య సాధన కోసం కష్టపడి చదువుకోవాలి. నేతన్నల పుట్టిల్లు సిరిసిల్ల. సైకిళ్లపై బట్టలు తీసుకెళ్లి గతంలో అమ్మేవాళ్లు. వారంతా ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారు. ఆ కష్టాన్ని గుర్తు చేసుకుని బాగా చదువుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న టీచర్లు మాత్రమే మీకు పాఠాలు బోధిస్తారు. కానీ ప్రైవేట్ స్కూళ్లలో అర్హతలు లేని వాళ్లే ఎక్కువ మంది టీచర్లుగా ఉంటూ చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్యను బోధిస్తారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వాళ్లే సివిల్స్ కు ఎంపికవుతున్నారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ప్రైవేట్ పాఠశాలలు చాలా మేరకు ర్యాంకులు కొంటున్నాయనే విషయాన్ని గుర్తుంచుకోండి.మోదీ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. యూపీఏ హయాంలో విద్యకు రూ.68 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే... మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో ఏకంగా 1.28 లక్షల కోట్లను కేటాయించింది. గత 11 ఏళ్లలో రూ.8 లక్షల కోట్లకుపైగా నిధులు కేటాయించినం. నవోదయ, ఏకలవ్య, సైకిల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది.

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఏమన్నారంటే....**
విద్యార్థులకు మొట్టమొదట ఇష్టమైనది సైకిల్. ఆ సైకిల్ ను విద్యార్థులకు ఇస్తున్న బండి సంజయ్ ను అభినందించకుండా ఉండలేం. టెన్త్ తరువాత ఏం చేయాలనే దానిపై అవగాహన కల్పించేందుకు ఎస్సార్ ట్రస్టు ద్వారా ప్రత్యేకంగా ముద్రించిన బుక్ లెట్ ను అందజేస్తా. విద్యార్థులకు చదువే ముఖ్యం. ఉన్నత చదువులు చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుంది. సైకిల్ అందుకున్న ప్రతి విద్యార్థి బాగా చదువుకుని మంచి ఉద్యోగం తెచ్చుకుని సమాజానికి సేవ చేయడమే బండి సంజయ్ కు ఇచ్చే పెద్ద గిఫ్ట్.

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఏమన్నారంటే...**
సైకిళ్ల పంపిణీ చాలా మంచి కార్యక్రమం. విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఈ సంఖ్య వచ్చేసారి మరింత ఎక్కువ పెరిగే అవకాశముంది.

**జిల్లా ఎస్పీ మహేశ్ ఏమన్నారంటే...**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం చాలా సంతోషం. ఎంతో ఉపయోగం. విద్యార్థులకు సైకిల్ ఎంత ముఖ్యమో, ప్రమాదాలకు గురికాకుండా సేఫ్టీగా సైకిల్ తొక్కడం కూడా అంతే ముఖ్యం.